


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 237 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 7-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## పెద్ద తిమింగలాల గుండెల్లో వణుకు పుట్టించడానికే.. హైడ్రా: సీఎం రేవంత్ - ఇప్పుడు చెరువులు ఆక్రమించే ధైర్యం ఎవరూ చేయట్లే - బెంగళూరులో ద హిందూ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 6 (వన్‌నేషన్): జల వనరులను ఆక్రమించే పెద్ద తిమింగలాల గుండెల్లో వణుకు పుట్టించడానికే 'హైడ్రా'ను ఏర్పాటు చేశామని, హిట్లర్ స్ఫూర్తితోనే ఆ పేరు పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలోని హైడ్రా కారణంగా ఇప్పుడు చెరువులను ఆక్రమించే ధైర్యం ఎవరూ చేయలేకపోతున్నారన్నారు. బెంగళూరు వేదికగా శనివారం 'ద హిందూ' పత్రిక నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. 'ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజల యొక్క తెలంగాణలో సుపరిపాలన' అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా 'ద హిందూ' గ్రూపు సంస్థల డైరెక్టర్ ఎన్.రామ్ "మీరు హైదరాబాద్‌లో చెరువుల రక్షణ, ఆక్రమణల తొలగింపు కోసం 'హైడ్రా' ద్వారా చాలా వేగంగా, దూకుడుగా చర్యలు తీసుకుంటున్నారు. అసలు ఈ 'హైడ్రా' అనే పేరు వెనుక ఉన్న ఆలోచన ఏమిటి? ఎక్కడ నుండి వచ్చింది?" అని ప్రశ్నించారు. ఇందుకు రేవంత్ రెడ్డి వివరణాత్మకంగా సంచలన సమాధానం ఇచ్చారు. "పేద ప్రజలు చెరువులు, నాలాలు ఆక్రమించారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ, ఇటీవలి

## హైదరాబాద్‌లో 'స్త్రీ రైడర్లు'



హైదరాబాద్, జూన్ 6 (వన్‌నేషన్): స్విగ్గీ, జోమాటో వంటి ఫుడ్ డెలివరీ యాప్‌ల్లో ఆర్డర్ చేసిన ఆహారాన్ని మనకు తెచ్చే ఇచ్చేది.. ఓలా, ర్యాపిడో, ఉబెర్‌లో రైడ్ బుక్ చేస్తే మనల్ని గమ్యస్థానాలకు చేర్చేది పురుషులే.. ఇన్నాళ్లూ పురుషులకే పరిమితమైన ఈ గిగ్, డెలివరీ రంగాల్లో హైదరాబాద్‌లో ఇకపై మహిళలు కూడా కనిపించనున్నారు. అవును.. రవాణ, డెలివరీ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం, రవాణా శాఖ సంయుక్తంగా "స్త్రీ రైడ్" అనే కార్యక్రమాన్ని చేపట్టాయి. మహిళలకు వాహనాలు నడపడం నేర్పించి వారికి స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ స్త్రీ రైడ్ ప్రాజెక్టును రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శనివారం ప్రారంభించారు.




## - మీకైనా.. నాకైనా పార్టీయే సుప్రీం

అమరావతి, జూన్ 6 (వన్‌నేషన్): 'మీకైనా.. నాకైనా పార్టీయే సుప్రీం. పార్టీ బాగుంటే మనందరం బాగుంటాం. పార్టీకి నష్టం కలిగించే వారి విషయంలో కఠినంగా ఉంటా. తేడాగా ఉన్న వాళ్లను, తప్పులు చేసిన వాళ్లను రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం వదిలించుకుంటా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ఆయన.. అక్కడ శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జులతో 'కాఫీ కబుర్లు' సమావేశంలో పాల్గొన్నారు. ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ, ప్రభుత్వ పనితీరుపై సర్వేలు చేయిస్తున్నామని.. వాటితోపాటు క్షేత్రస్థాయిలోనూ ఎవరి పనితీరు ఏమిటనేది తెలుసుకుంటున్నానని చెప్పారు. తప్పులు చేసిన వాళ్లను పిలిపించి పద్ధతి మార్చుకోమని ఒకటికి రెండు సార్లు చెబుతున్నానని, అప్పటికీ మారని వారిని వదిలించుకునేందుకూ సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. 'మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి గొడ్డలి పార్టీ చేతులేసింది. సీపీఎసను వారం రోజుల్లో రద్దు చేస్తామని పక్కన పెట్టేసింది. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని మాట తప్పింది. అంతటితో ఆగకుండా వ్యవస్థలను విధ్వంసం చేసింది. వాళ్లు చెప్పినవి చేయకపోగా మనం నిర్వహించిన మెగా డీఎస్సీ-2025పై బురదజల్లుతున్నారు.

### ఉప్పల్ బాగాయత్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్

## నూతన భవన శంకుస్థాపనకు సర్వం సిద్ధం



హైదరాబాద్, జూన్ 6 (వన్ నేషన్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు జరగనున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమానికి రంగం సిద్ధమైంది. ఉప్పల్ బాగాయత్‌లో నిర్మించనున్న ఈ ప్రతిష్టాత్మక భవనానికి శంకుస్థాపన చేసేందుకు సీఎం రానుండటంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ కార్యక్ర మ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షు లు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేష్‌లతో కలిసి ముఖ్యమంత్రి కార్యా లయ (జమీా) అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.


వేదిక నిర్మాణం, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై వారు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడా లని, ముఖ్యంగా ప్రజలకు తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పన లో ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజలు, పార్టీ కార్యకర్తలకు ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో పాటు మున్సిపల్, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, నాయకులు నాగరాజు, శరత్ గౌడ్, చైతన్య తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం



ఎల్.బి.నగర్, జూన్ 6 (వన్ నేషన్): ఎల్.బి.నగర్ బీ.ఆర్.ఎస్.పార్టీ మహిళా నాయకురాళ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్.శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళల సాధికారత, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. పార్టీ తరపున మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అలాగే మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతానికి మహిళా కార్యకర్తలు చేస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చదువుతో పాటు వృత్తిపై కూడా దృష్టి సారించాలి



హైదరాబాద్, జూన్ 6 (వన్‌నేషన్): అపెక్స్ ది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎస్.ఎస్.సి టాపర్ల కోసం ఒక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించింది. చంద్రాయణగుట్టలోని హాషీమాబాద్ బ్రాంచ్‌లో జరిగిన ఈ అభినందన కార్యక్రమానికి గ్లోబల్ తెలంగాణ ఎన్.ఆర్.ఐ.ఎస్ అధ్యక్షులు శ్రీ ఇర్ఫాన్ ఖురేషి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను, వారి సంరక్షకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, చదువుతో పాటు వృత్తిపై కూడా దృష్టి సారించాలని, భవిష్యత్తు కోసం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. తద్వారా వారు సకాలంలో విద్యను పూర్తి చేసి, తగిన ఉద్యోగం సులభంగా పొందగలరని తెలిపారు. హైదరాబాద్, ఆల్ ఇండియా టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సయ్యద్ సమీయుల్లా హుస్సేనీ తన ప్రసంగంలో ఉపాధ్యాయుల స్థానం, ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. విద్యార్థులు ఏ రంగంలోకి వెళ్లినా, ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ఎల్లప్పుడూ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన అన్నారు. అపెక్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్ మరియు వ్యవస్థాపకురాలు శ్రీమతి తస్నీమ్ ఫర్హానా ఖాతున్, ఎస్.ఎస్.సిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ అభినందిస్తూ, విద్యార్థులను, సంరక్షకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సమస్యలను ప్రస్తావిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవేశ రుసుమును, అలాగే ప్రతి సంవత్సరం ఫీజును చెల్లించలేకపోతున్నారని ఆమె అన్నారు. ఫీజుల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ సంవత్సరం అపెక్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ప్రవేశానికి ఫీజును మాఫీ చేస్తున్నామని, అలాగే రాబోయే మూడు సంవత్సరాల వరకు ఈ ఏడాది నుండి నిర్ణయించిన ఫీజులో ఎలాంటి పెరుగుదల ఉండదని, తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించి, వారి విద్యా ప్రయాణాన్ని సులభతరం చేయవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు శ్రీ అబు సుఫ్యాన్, శ్రీ అబు బకర్ తదితరులు ప్రసంగించగా, కరాటే అవార్డులను కూడా పంపిణీ చేశారు.

# సూర్యాపేట మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి గౌరవం

## జిల్లా కలెక్టర్ - తేజస్ నంద లాల్ పవార్



సూర్యాపేట జిల్లా, జూన్ 6 (వన్ నేషన్ ప్రతినిధి): ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో సూర్యాపేట మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో విశేష గౌరవాన్ని దక్కించుకుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా ఎస్పీ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మదితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రగతి, పారిశుధ్యం, ఓటరు నమోదు తదితర అంశాలపై ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

సూర్యాపేటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు వినూత్న ప్రయోగాలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పట్టణంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాల నుండి ఇటుకలను తయారు చేస్తూ, దీనిని నిరంతరం కొనసాగే ఒక స్థిరమైన వ్యవస్థగా మార్చడం శుభపరిణామమని కొనియాడారు. ప్రజల భాగస్వామ్యం, శానిటేషన్ (పారిశుధ్య) సిబ్బంది కష్టం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన అభినందించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చట్టం అమల్లోకి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఈ నిబంధనల ప్రకారం తడి చెత్త మరియు పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, వీటితో పాటు శానిటరీ వేస్ట్ కూడా వేరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా విభజించాలనే రూల్స్ వచ్చాయి.

ఈ నియమాలను పక్కాగా అమలు చేయడంలో సూర్యాపేట మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉందని, భవిష్యత్తులో పారిశుధ్య విభాగంలో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సాధిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వార్డుల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలో ఇబ్బందిగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్యపై ఆయన తీవ్రంగా స్పందించారు. సంబంధిత ఏజెన్సీ అధికారులను పిలిపించి, పనులు త్వరగా పూర్తి చేయాలని, లేదంటే కఠిన చర్యలు ఉంటాయని స్ట్రాంగ్ వార్నింగ్.ఇచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక” కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన విద్య, వైద్యం, శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా అభివృద్ధి సంక్షేమ పథకాలను అధికారులు నేరుగా గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల్లోని ప్రజల వద్దకే తీసుకెళ్తున్నారని చెప్పారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు యంత్రాంగం శ్రమిస్తోందని పేర్కొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందని, ప్రజలందరూ ఈ స్పెషల్ రివిజన్‌కు పూర్తి స్థాయిలో సహకరించి తమ పేర్లను నమోదు లేదా సవరణలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ షఫీ ఉల్లా, ఏసీపి ప్రసన్న కుమార్, తహసిల్దార్ కృష్ణయ్య, ఫ్లోర్ లీడర్ వేణుగోపాల్ రావు, వార్డ్ కౌన్సిలర్ షేక్ జహీర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి డాక్టర్ అమూల్య, మున్సిపల్ కిరణ్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హిట్లర్ స్ఫూర్తితో హైడ్రా

(1వ పేజీ తరువాయి)

కాలంలో ధనవంతులు తమ వైభవం కోసం, ఫామ్‌హౌస్‌ల కోసం నీటి వనరులను ఆక్రమిస్తున్నారు. వారి డ్రైనేజీ కనెక్షన్లను నేరుగా చెరువుల్లోకి వదిలేస్తున్నారు. నేను వాటన్నింటినీ గమనించాను. అందుకే ఓ బలమైన టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాను. అలా హైడ్రా తీసుకొచ్చాను. అసలు హైడ్రా అనే పదం హిట్లర్‌కు చాలా ఇష్టమైన పదం. ఎవరినైనా మట్టుబెట్టగల తన కీలక బృందాన్ని ఆయన హైడ్రా అని పిలిచేవారు. నేను హిట్లర్ స్ఫూర్తితోనే ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో హైడ్రాను ఏర్పాటు చేశాను. 3000 మంది రిటైర్డు ఆర్మీ ఉద్యోగులు, ఇతర సిబ్బందిని టాస్క్‌ఫోర్స్‌లో చేర్చాను.

# బంగారం ధరలతో పోలిస్తే డైమండ్ ధరల్లో ఎక్కువగా స్థిరత్వం ఉంటుంది

## - అనంత నారాయణ హరిహరన్ దమాస్ జ్యువెలరీ సీఈవో



హైదరాబాద్, జూన్ 6 (వన్‌నేషన్): డైమండ్‌లోని పారదర్శకతను, క్వాలిటీని, గ్రేడింగ్‌ను కొలిచేందుకు పంజగుట్ట ప్రధాన రహదారిలోని ప్రణవ వన్ టవర్స్‌లో ఎస్‌జీఎల్ సంస్థ తన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. బంగారం ధరలతో పోలిస్తే డైమండ్ ధరల్లో ఎక్కువగా స్థిరత్వం ఉంటుందని దమాస్ జ్యువెలరీ సీఈవోఓ అనంత



నారాయణ హరిహరన్ అన్నారు. ఇబ్రంమంజిల్‌లోని ప్రణవ వన్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌జీఎల్ డైమండ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఆయన ప్రపంచంలోనే రెండో అతిపెద్ద కంపెనీ అయిన ఎమరాల్డ్ అధినేత శ్రీనివాసన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రాల అమ్మకాల్లో దేశంలోని టాప్--5 నగరాల్లో హైదరాబాద్ ఉందని అన్నారు. ఇటువంటి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల వల్ల వజ్రాల నాణ్యత, గ్రేడింగ్ పరిశీలించుకునేందుకు వినియోగదారులకు ఎంతో సులభంగా ఉంటుందని ఇది మరింత పారదర్శకతకు ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్‌జీఎల్ సంస్థ డైరెక్టర్ చిరాగ్ సోని మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే ఇది అతి పెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అని ఈ సెంటర్‌లో డైమండ్ యొక్క క్వాలిటీతో పాటు గ్రేడింగ్‌ను పరీక్షించుకోవచ్చుని తెలిపారు. సామాన్యులు ఎవరైనా కూడా ఈ సెంటర్‌ను అపాయింట్‌మెంట్ బుక్ చేసుకొని వచ్చి డైమండ్‌ను ఏ విధంగా పరీక్షిస్తారు. ఎలా గ్రేడింగ్ చేస్తారు అనే విషయాలను తెలుసుకోవచ్చునని అన్నారు. ఇది డైమండ్ గురించి తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే ఆటోమెటిక్ గ్రేడింగ్ సిస్టమ్‌తో డైమండ్ నాణ్యతను కొలుస్తున్నప్పటికీ ఏఐ వల్ల మరింత లోతుగా విశ్లేషించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీల్ సహ వ్యవస్థాపకురాలు షిరిన్ బందుకాల్వ, నేషనల్ హెడ్ వరుణ్ శెట్టి, వసుంధర డైమండ్ గ్రూప్ ఫౌండర్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి, జూన్ 6 (వన్‌నేషన్): టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ



కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు. గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు, సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ

# చిన్న దినపత్రిల సమస్యల పరిష్కారం కోసం సహకారాన్ని అందించాల్సిందిగా విజ్ఞప్తి




హైదరాబాద్, జూన్ 6 (వన్‌నేషన్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులతో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీట్ ద ప్రెస్ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు సోమాజిగూడా లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ద ప్రెస్ లో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారిని కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, చిన్న దినపత్రిల సమస్యల పరిష్కారం కోసం సహకారాన్ని అందించాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. జాన్ వెస్లీ గారు సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని తమ వేదికలపై ప్రస్తావిస్తామని, ముఖ్యమంత్రి గారికి లేఖ రాస్తామని చిన్న దినపత్రిల పెండింగ్ బిల్స్ విషయం ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బిల్స్ వచ్చేలా సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన

### - ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యం - జిల్లా కలెక్టర్- తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి జూన్ 6 (వన్ నేషన్) :** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చివేంల మండలం గుంజులూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి, గ్రామంలోని విద్యుత్ అదనపు లైన్లు , అంతర్గత రహదారుల నిర్మాణం, త్రాగునీరు ఎర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ శిరీష, డిపిఓ యాదగిరి, డిఇఇఓ సులోచన రాణీ, తహసీల్దార్ చంద్ర శేఖర్, ఎంపీడీవో సంతోష్ సర్పంచ్ సైదులు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో ఫీజు రాయితీ కల్పించాలి

### టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ నియోజకవర్గం కన్వీనర్ అంబాల విష్ణు



**కీసర, జూన్ 6 (వన్ నేషన్) :** కీసర సర్కిల్ జవహర్ నగర్ జీ హెచ్ ఎంసీ బాలాజీ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి.డబ్ల్యూజే.ఎఫ్)మేడ్చల్ నియోజకవర్గం కన్వీనర్ గా అంబాల విష్ణు ఎన్నిక అయ్యారు. ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయతీలను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అమలు చేయాలని కోరారు. రాజ్యాంగం అమలులో నాలుగవ స్థంబంగా నిలువాల్సిన జర్నలిస్టుల పరిస్థితి నేడు దయనీయంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుబాల పరిస్థితి ఆర్థిక ఇబ్బందులతో సతమౌతుంటే పట్టించుకునే నాథుడే కరువైనారని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పిస్థామని ప్రకటించిన వాటిని వెంటనే ప్రకటించాలని కోరారు.

# ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు

### - శాఖల అధికారులతో ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర్ రెడ్డి సమీక్ష..



**ఎమ్మిగనూరు,జూన్ 06 (వన్ నేషన్):** ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే, డా.బివి. జయనాగేశ్వర రెడ్డి మైనర్ ఇరిగేషన్,ఎల్ఎల్‌సీ,జీడీపీ,ఆర్‌డబ్ల్యూఎస్,వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,సాగునీటి ప్రాజెక్టులు,తాగునీటి సరఫరా,చెరువులు కాలువల నిర్వహణ,భూగర్భ జలాల పెంపు,రైతులకు అవసరమైన నీటి అందుబాటు,రానున్న కాలానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎలాంటి తాగునీటి లేదా సాగునీటి సంక్షోభం తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.చెరువులు,కాలువలు,పంపింగ్ వ్యవస్థలు,తాగునీటి వనరులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నీటి సంరక్షణ,సాగునీటి వనరుల అభివృద్ధి మరియు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,ఏఎంసీ చైర్మన్,మైనర్ ఇరిగేషన్,ఎల్ఎల్‌సీ,జీడీపీ,ఆర్‌డబ్ల్యూఎస్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించిన

# హిరోషిమా ప్రిఫెక్చర్ ప్రభుత్వ ప్రతినిధి బృందం



**హైదరాబాద్, జూన్ 6 (వన్‌నేషన్):** ఇండో--జపాన్ సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించిన హిరోషిమా ప్రిఫెక్చర్ ప్రభుత్వ ప్రతినిధి బృందం. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ (SVES) ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల (BVRITH) లోని విష్ణు జపాన్ అవుట్‌రీచ్ సెంటర్ (VJOC) జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్ ప్రభుత్వానికి చెందిన అడ్వాన్స్ ప్రతినిధి బృందానికి ఘన స్వాగతం పలికి విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చింది.

ఈ ప్రతినిధి బృందంలో ఇండస్ట్రియల్ హ్యూమన్ రిసోర్సెస్ డివిజన్ డైరెక్టర్ శ్రీ ఫునైషి హిరోయోషి, అదే విభాగానికి చెందిన శ్రీ కోగా యుయా, లోకల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ డివిజన్ సూపర్వైజర్ శ్రీ హరాజోనో యోషిహిరో మరియు శ్రీమతి టోయ మారియా పాల్గొన్నారు. సందర్శన సందర్భంగా, విష్ణు జపాన్ అవుట్‌రీచ్ సెంటర్ ద్వారా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చేపడుతున్న ఇండో--జపాన్ విద్యా, పరిశోధన, సాంస్కృతిక మరియు పారిశ్రామిక సహకార కార్యక్రమాల గురించి ప్రతినిధి బృందానికి సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా జపనీస్ భాషా శిక్షణ, విద్యార్థులు మరియు అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు, జపాన్‌లో ఇంటర్న్‌షిప్‌లు, ఉన్నత విద్య అవకాశాలు, సంయుక్త పరిశోధన కార్యక్రమాలు, అలాగే జపాన్ విశ్వవిద్యాలయాలు మరియు సంస్థలతో ఉన్న భాగస్వామ్యాల గురించి వివరించారు.

ప్రతినిధి బృందం కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులతో సమావేశమై, భారతదేశం మరియు జపాన్ మధ్య విద్యా, సాంస్కృతిక మరియు సాంకేతిక సంబంధాలను బలోపేతం చేయడంలో సంస్థ చేస్తున్న కృషిని అభినందించింది. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను కల్పిస్తూ గ్లోబల్ నైపుణ్యాలను పెంపొందించడంలో బీవీఆర్ఐటీ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన శ్రీ ఫునైషి హిరోయోషి, జపనీస్ భాషను నేర్చుకోవడంలో విద్యార్థులు చూపుతున్న ఆసక్తి, క్రమశిక్షణ మరియు చురుకుదనాన్ని అభినందించారు. జపాన్‌లో నైపుణ్యం కలిగిన భారతీయ యువతకు పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలను ప్రస్తావిస్తూ, జపాన్‌లో ఉన్నత విద్య, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థులు భాషా నైపుణ్యాలతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అలాగే హిరోషిమా ప్రిఫెక్చర్ మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ మధ్య భవిష్యత్తులో విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యాలు, సంయుక్త పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు ఉద్యోగ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత గారు, ప్రిన్సిపాల్ – – బీవీఆర్ఐటీ హైదరాబాద్; డాక్టర్ సంజయ్ దూబే గారు, ప్రిన్సిపాల్ – బీవీఆర్ఐటీ నర్సాపూర్; డాక్టర్ రామ భద్ర గారు, నా రా జపాన్ హబ్; డాక్టర్ రాజు ఏడ్ల గారు, డీన్ – పరిశోధన మరియు అభివృద్ధి; డాక్టర్ సునీల్ గారు, వైస్ ప్రిన్సిపాల్; శ్రీ టగూచి గారు, జపనీస్ భాషా ఉపాధ్యాయులు; అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ప్రతినిధి బృందంతో సార్థకంగా మమేకమయ్యారు. హిరోషిమా ప్రిఫెక్చర్ మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ మధ్య అభివృద్ధి చెందుతున్న సహకార సంబంధాల్లో ఈ సందర్శన మరో కీలక మైలురాయిగా నిలిచింది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకులకు ప్రపంచ స్థాయి అవకాశాలను సృష్టించడమే కాకుండా, భారతదేశం మరియు జపాన్ ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి సంకల్పాన్ని ఈ సందర్శన పునరుద్ఘాటించింది.



# ఎస్ఐఆర్ వర్క్‌షాప్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బివి




**ఎమ్మిగనూరు,జూన్ 06 (వన్ నేషన్):** ఎమ్మిగనూరులోని ఆర్ అ బి అతిథి గృహంలో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణ క్లస్టర్లు 10 అ గోనెగండ్ల మండలం క్లస్టర్ 7 పరిధిలోని యూనిట్ ఇన్‌చార్జ్‌లు,బూత్ లెవల్ ఏజెంట్లు,వార్డు/గ్రామ నాయకులు,కుటుంబ సాధికార సారథులతో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యే ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు.బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల ధృవీకరణ విధానం,మైటీడీపీ యాప్‌లో వివరాల నమోదు నవీకరణ అంశాలను వివరించారు.దీని ద్వారా ఓటరు జాబితాల్లో మరింత పారదర్శకత ఖచ్చితత్వం తీసుకురావచ్చని పేర్కొన్నారు.జూన్ 14వ తేదీ నుండి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని బీఎల్ఏలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్,టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,పరిశీలకులు పి.ముని శేఖర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్,గోనెగండ్ల అధ్యక్షులు తిరుపతయ్య నాయుడు,పార్టీ కమిటీ సభ్యులు,క్లస్టర్ కన్వీనర్లు దాదా సాహెబ్,కమర్తి మహేష్,రంగస్వామి నాయుడు,వెంకటేశ్వర్లు,యూనిట్ ఇన్‌చార్జ్‌లు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందాం!

**- పిలుపునిచ్చిన మున్నూరు కాపు పెద్దలు - మున్నూరు కాపుల ఆత్మగౌరవం ఆకాశాన్ని తాకేలా ట్రస్ట్ భవన నిర్మాణాన్ని పూర్తి చేద్దాం- అపెక్స్ కౌన్సిల్ చైర్మన్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ప్రతీ మున్నూరు కాపు బిడ్డ భవన నిర్మాణంలో భాగస్వాములు కావాలి - నిర్మాణంలో సహకరించండి మున్నూరు కాపుల ఐక్యతను దెబ్బదీయకండి- మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర - ఒకే కులం ఒకే సంఘం.. ద్వారా మన ఐకమత్యాన్ని చాటుదాం -- ఆత్మ గౌరవ భవన నిర్మాణం లో నలబై లక్షల మున్నూరు కాపు బిడ్డలందరూ భాగస్వాములే. ఇందులో తర తమ పేద ధనిక తేడాలు లేవు - మాజీ మంత్రి, అపెక్స్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గంగుల కమలాకర్. మున్నూరు కాపుల సంక్షేమం ప్రగతి కోసం కృషి చేస్తా...మా తండ్రి బొమ్మ వెంకన్న ఆశయాలను సాధిస్తా మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్. ఆత్మగౌరవ భవన నిర్మాణంలో సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్రంలోని ప్రతి మున్నూరు కాపు కుటుంబం భాగస్వాములు కావాలి ఇంటికి ఒక కర్రను నిర్మాణం కోసం అందించాలి -- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ . భావితరాలకు ఉపయోగ పడేలా భవన నిర్మాణం... ట్రస్ట్ కార్యదర్శి రౌతు కనకయ్య. భవన నిర్మాణంలో అందరూ సహకరించాలి. వ్యతిరేకత తో వ్యవహరించి ద్రోహులుగా మిగలొద్దు -- ట్రస్ట్ కీలక సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్. అందరూ తమవంతు సహకారాన్ని ఇతోధిక ఆర్థిక సాయాన్ని అందించాలి - ట్రస్ట్ కోశాధికారి తూడి ప్రవీణ్ కుమార్. జిల్లాలనుంచి సంఘం బాధ్యులు సహకరించి భవన నిర్మాణానికి ఆర్థిక వనరులు అందించాలి -- ట్రస్ట్ బోర్డు సభ్యులు మంగళారపు లక్ష్మణ్. - భవన నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు యావత్ మున్నూరుకాపు సమాజం... దీక్ష బూనాలి -- ట్రస్ట్ సభ్యులు రమేశ్ హజారి. కోకాపేట లో ఘనంగా మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలు -- హాజరైన అన్ని పార్టీల ముఖ్య నేతలు. ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి గంగుల, ప్రభుత్వ విప్ ఆది, కార్పొరేషన్ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ తదితరుల ప్రముఖులు ట్రస్ట్ బోర్డు మెంబర్లు. రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ఆయా జిల్లా సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు**




**కోకాపేట, జూన్ 6 (వన్‌నేషన్):** మున్నూరు కాపుల ఆత్మగౌరవం ఆకాశమంత ఎత్తున నిలిచేలా ఆత్మగౌరవ భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకుందామని, తమకు తోచిన విధంగా సహకరిస్తూ ప్రతి తెలంగాణ మున్నూరు కాపు బిడ్డల నిర్మాణం లో భాగస్వాములు కావాలని, భవన నిర్మాణంలో ప్రభుత్వం తరఫున ఆర్థిక వనరులు అందించేందుకు తమ కృషి సంపూర్ణంగా ఉంటుందని.. మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ చైర్మన్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ తెలిపారు. పార్టీలకు అతీతంగా, అంతర్గత వైరుధ్యాలను అధిగమించి తరతమ బేధాలు లేకుండా అందరం కలిసి ఐకమత్యంగా ముందుకు పోతూ ఆత్మగౌరవ భవనాల నిర్మాణంలో సంఘటిత శక్తిని చాటుతూ ఆదర్శంగా నిలబడదామని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోకాపేటలోని గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో ఘనంగా జరిగాయి. మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో మాజీ మంత్రి అపెక్స్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గంగుల కమలాకర్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ వెంకన్న, ఉపాధ్యక్షులు భాస్కర్,కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ట్రస్ట్ బోర్డు కార్యదర్శి రౌతు కనకయ్య, సభ్యులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం, గాలి అనిల్ కుమార్, తుడి ప్రవీణ్, మంగలారపు లక్ష్మణ్, పన్నాల విష్ణువర్ధన్, రమేశ్ హజారి, సంఘం కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచి సత్యనారాయణ..పలు జిల్లాలనుంచి వచ్చిన కుల సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మంగళరపు లక్ష్మణ్, రమేష్ హజారీలు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ

మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి పునాదులు తవ్వి పనులు ప్రారంభించడం సంతోషకరమైన విషయమని యావత్ కాపు సమాజం గర్వించదగ్గదని, అంత పెద్ద సంఖ్యలో ఇక్కడ హాజరైన వారిని చూసి ఆనందంగా ఉందని, కోకాపేటలో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి (టవర్స్) మున్నూరుకాపులందరి సహాయ సహకారాలు అవసరమని, ఇందుకోసం మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కార్పోరేషన్ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి గంగుల కమలాకర్ లు చెప్పారు.

మన భావితరాల వారికి ఉపయోగపడే విధంగా, సౌకర్యవంతంగా దీన్ని గొప్పగా నిర్మించేందుకు ప్రముఖ వాస్తుశిల్పి పన్నాల విష్ణువర్ధన్ రూపకల్ప చేశారన్నారు. ఫౌండేషన్ కోశాధికారి తూడి ప్రవీణ్ వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్,మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, మన భావితరాల వారికి ఉపయోగపడే విధంగా ఈ టవర్స్ ను గొప్పగా నిర్మించేందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లతో మాట్లాడి మరిన్ని నిధులు తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

ఈ స్థలాన్ని సందర్శించాల్సిందిగా మున్నూరుకాపులందరి పక్షాన రేవంత్ రెడ్డిని కోరుతానన్నారు. మున్నూరుకాపు ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మరిన్ని నిధులు కేటాయించి, వాటిని వెంటనే విడుదల చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తానని హామీనిచ్చారు.మా నాన్న బొమ్మా వెంకన్న కులం సంక్షేమం, అభ్యున్నతికి విశేష కృషి చేసిన విషయం అందరికి తెలిసిందేనని,మా కుటుంబ సభ్యులందరితో చర్చించి ఈ టవర్స్ నిర్మాణానికి భూరి విరాళం అందజేస్తానని శ్రీరామ్ ప్రకటించారు. సమావేశంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, మనం తలపెట్టిన ఈ భవనాల నిర్మాణం వీలైన తొందరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో,ధ్యేయంతో,దృఢ సంకల్పంతో మనమందరం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుదామన్నారు.పనులు ముందుకు సాగితే విదేశాల్లో మంచి హోదాలో ఉన్న మన వారంతా పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తారని గంగుల చెప్పారు.

ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, ఫౌండేషన్ చైర్మన్ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ,ఈ రాజకీయాలకు అతీతంగా మనమందరం మరింత సంఘటితమై ఈ టవర్స్ ను గొప్పగా నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. కొంతమంది కుల సంఘాల పేరుతో భవన నిర్మాణ కార్యకలాపాలకు ఆటంకాలు కలిగించాలని చూడడం సరికాదని హితవు పలికారు. ఐతే వారు కోకాపేట కార్యాలయాన్ని సందర్శించినందుకు సంతోషిస్తున్నానని, ఇకనైనా లేని పోనీ అపోహలతో ద్వేషం పెంచుకోకుండా మనస్పర్థలను విడనాడి కలిసి రావలసిందిగా కోరుతున్నానని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు గాలి అనిల్ మాట్లాడుతూ,టవర్స్ నిర్మాణానికి తాను గతంలో ప్రకటించిన కోటి రూపాయలకు తోడు మరో కోటి రూపాయల విలువైన మెటీరియల్ అందజేస్తానని ప్రకటించారు. సంఘం ప్రముఖులు పుట్టా వేణుగోపాల్ కోటి రూపాయలు, కల్లూరి హనుమంతరావు రూ.50 లక్షలు,గోపాల గణేష్ రూ.11లక్షలు ప్రకటించారు, శంషాబాద్ మాజీ జేడ్పీటీసీ బోరుకుంట సతీష్ 1,07,771 రూపాయల చెక్కు అందజేశారు.

ఈ సమావేశానికి మున్నూరుకాపు ఆర్థిక సహకార సంస్థ వైస్ చైర్మన్ అల్లం భాస్కర్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచె సత్యనారాయణ,మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క,గాదె రాజశేఖర్,తుల అరుణ్ కుమార్,కే.ఏస్.ఆనంద్, వాసుదేవుల వెంకటనర్సయ్య,ఆదం విజయ్ కుమార్,లవంగాల అనిల్,ఇసంపల్లి వెంకన్న,ఊసా రఘు, ముత్యాల రాజశేఖర రావు,వేల్పుల శ్రీనివాస్,వాసాల వెంకటేశ్వర్లు, పర్వతం సతీష్,ఆకుల సత్యనారాయణ,జేన్నాయికోడే జగన్మోహన్,లింగం శ్రీశైలం,గాజుల సతీష్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్,బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి,అల్లం భాస్కర్,సత్తు మల్లేష్ లను ఎంపీ వద్దిరాజు శాలువాలతో సత్కరించారు.

“జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు”,”వర్థిల్లాలి వర్థిల్లాలి మున్నూరుకాపు ఐక్యత వర్థిల్లాలి”అనే నినాదాలతో కోకాపేట పరిసరాలు మార్మోగాయి.

# భవిష్యత్ నగరం భాగ్యనగరమే పర్యావరణ హితమైన సంస్థలకే సర్కార్ ప్రాధాన్యం

**- ఫ్యూచర్ సిటీ 7 నెలల్లోనే పాలన భవనాలు పూర్తి చేశాం - ఈ నెల 10న జవీ పర్యటన- ఏర్పాట్లను పరిశీలించిన కిచ్చెన్న**



**మహేశ్వరం జూన్ 06 (వన్ నేషన్):** తెలంగాణ ప్రజానీకం సహా దేశవిదేశీయులకు అనుకూలమైన హైదరాబాద్ నగరంపై ఒత్తిడి తగ్గించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీ పట్టణాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రేస్? పార్టీ ఇంచార్జ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సర్కార్.అర్థశతాబ్దానికి సరిపడ అవసరాలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ రోడ్లు, డ్రైనేజీ, వాటర్, విద్యుత్, పాలక భవనాలను నిర్మిస్తున్నారు.ఇప్పటికే పూర్తి అయిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్శిటీ భవనాలను ఈనెల 10న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని కేఎల్ఆర్ తెలిపారు.హైదరాబాద్– సికింద్రాబాద్– సైబరాబాద్– ఫ్యూచర్ సిటీ ఇలా మహానగరంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు మహేశ్వరం నియోజకవర్గానికి తలమానికంగా మారనున్న ఫ్యూచర్ సిటీని ఇవాళ ఆయన సందర్శించారు.ఫార్మా కాదు– గ్రీన్ ఫార్మా, పర్యావరణహితమైన సంస్థలకే తెలంగాణ సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రాధాన్యం ఇస్తున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు.బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రజలను, స్థానిక రైతులను ఆందోళనకు గురి చేయటం సరికాదని కిచ్చెన్న హితవు పలికారు. స్కిల్ యూనివర్శిటీ ద్వారా యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. రైతులకు సైతం సవరించిన ధరల ప్రకారం డబ్బు, ప్లాట్లు ఇస్తామని..ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిచ్చెన్నగారి వెంట మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- అడిషనల్ ఎస్పీ జె.బాబు ప్రసాద్...! - డ్రగ్స్ వద్దు బ్రో బ్రోచర్లు,వాల్ పోస్టర్ల ఆవిష్కరణ..**




**ఎమ్మిగనూరు,జూన్ 06 (వన్ నేషన్):** ఈగల్ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంమత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని కర్నూలు అడిషనల్ ఎస్పీ జె.బాబు ప్రసాద్ సూచించారు.శనివారం కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఈగల్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జె.బాబు ప్రసాద్ పాల్గొన్నారు.డ్రగ్స్ వద్దు బ్రో అనే అవగాహన బ్రోచర్లు,వాల్పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో,ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించడం అవసరమన్నారు.డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు పోలీసులు,ఈగల్ టీం పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని పోలీసు అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ కర్నూలు టు టౌన్ శ్రీధర్,సిసిఎస్ సీఐ రామకృష్ణ,ఎస్సై ఎర్రన్న,ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలీషా,ఈగల్ టీం కానిస్టేబుల్ రమేష్,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**